## బాధిత కుటుంబానికి పరామర్శ

కోరుట్ల, అక్టోబర్ 18: పట్టణంలోని భీమునిదుబ్బ కాలనీకి చెందిన రాచమడుగు వెంకటేశ్వర్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కోరుట్ల, జగిత్యాల ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకట్రావు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ వై అనూప్‌రావు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్ తదితరులున్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డుకు పీఆర్‌బీఎం విద్యార్థిని..

కోరుట్ల, అక్టోబర్ 18: పట్టణంలోని పీఆర్‌బీఎం జూనియర్ కళాశాల విద్యార్థిని ఎక్కల్‌దేవి కీర్తన రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించడంతో ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన విద్యార్థినికి ఏటా రూ.80 వేల చొప్పున 5 ఏళ్ల పాటు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. 22 మంది విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు, వీరికి ఏటా రూ.10 వేల స్కాలర్‌షిప్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## అటాచ్డ్ భూమి కొనుగోలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

మెట్‌పల్లి, అక్టోబర్ 18: మెట్‌పల్లి మండలం వేంపేట శివారులోని సర్వే నంబర్ 141లో 1.02 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని సిరిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధీనంలో (కండిషనల్ అటాచ్‌మెంట్) ఉండగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లికి చెందిన జడల రాజేశ్వర్‌పై పాలకవర్గ సభ్యులు మెట్‌పల్లి ఠాణాలో ఫిర్యాదు చేశారు. సహకార సంఘం అధ్యక్షుడు బద్దం అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకొండ పరమేశ్ అనే వ్యక్తి గతంలో సిరిపూర్ సహకారం సంఘం సీఈవోగా పనిచేశారు. ఈ సమయంలో రూ. 2.15 కోట్ల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడు. ఈ నిధుల రికవరీ కోసం అతని స్థిరాస్తులను 2021 ఆగస్టు 18న తమ సొసైటీ పేరిట అటాచ్ చేశామన్నారు. కానీ ఇదేమి పట్టించుకోకుండా తమ ఆధీనంలోని వేంపేటలో గల 1.02 విస్తీర్ణం గల స్థలాన్ని రాజేశ్వర్ కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఎస్‌ఐకి విన్నవించినట్లు అంజిరెడ్డి పేర్కొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి, అక్టోబర్ 18: పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను అథ్లెటిక్స్ అసోసియేసన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 25, 26 తేదీల్లో సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ జిల్లా అసోసియేషన్ సభ్యులు కొమురయ్య, అంజయ్య, రాందాస్, శంకర్, కార్తీక్, శంకర్, ఆల్‌రౌండర్ గంగాధర్, ప్రశాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ముడుపుకడుతున్న రెనొవేషన్ కమిటీ సభ్యుడు రామన్న

## మంత్రి ఈశ్వర్ గెలవాలని ముడుపు

ధర్మపురి,అక్టోబర్18: రానున్న ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలువాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రెనొవేషన్ కమిటీ సభ్యుడు ఇందారపు రామన్న ఉగ్రనారసింహస్వామి ఆలయంలో బుధవారం ముడుపు కట్టారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి ఈశ్వర్ కృషితో ధర్మపురి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ధర్మపురి పట్టణం ప్రత్యేక శోభను సంతరించుకున్నదన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ ఈసారికూడా ధర్మపురి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తు ముడుపు కట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇనుగంటి రమా వెంకటేశ్వరరావు, చుక్క రవి, వేముల నరేశ్, స్తంభంకాడి మహేశ్, గుంపుల రమేశ్, పల్లెర్ల సురేందర్ ఉన్నారు.



మల్లాపూర్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోరుట్ల రూరల్ : వెంకటాపూర్ గ్రామంలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ తోట నారాయణ

# కేక్ కట్ చేసి.. సేవా కార్యక్రమాలు చేపట్టి..

### కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల బర్త్ డే వేడుకలు

కోరుట్ల, అక్టోబర్ 18: పట్టణంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను బుధవారం ఆ పార్టీ యువజన నాయకులు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా దవాఖానలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఇక్కడ యువజన నాయకులు ఎండీ సనావొద్దీన్, గెల్లె గంగాధర్, యూత్ అధ్యక్షుడు జాల వినోద్, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, ప్రచార కార్యదర్శి చిత్తారి ఆనంద్, మైనార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఎండీ అస్లాం, అమేర్, ప్రధాన కార్యదర్శి ఎండీ అర్బాజ్, తలహ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, అక్టోబర్ 18: వెంకటాపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను ఎంపీపీ తోట నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బాస గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు గోపి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు బాస చంద్రశేఖర్, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు కట్కం రాజేశ్, ఉప సర్పంచ్ ముస్తఫా, నాయకులు ఎండీ ఇబ్రహీం, వెంకటేశ్, రాజారెడ్డి, రజాక్, గంగాధర్, స్వామి, నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 18: మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే కేకలు కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవర సురేశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, పట్టణాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: నిరుపేద కుటుంబానికి రూ.52వేల ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్‌ఎస్ నాయకులు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: వెల్లుల్ల గ్రామంలో కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ముత్యాల నరేశ్ ఆధ్వర్యంలో గ్రామ శివారులోని ప్రహ్లాద సహిత లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో సంజయ్ పేరున అర్చన జరిపించారు. కోరుట్ల ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు నల్ల భూమేశ్, బందెల రాజు, కొంతం శ్రీనివాస్, పాక నర్సయ్య, జంబుక రాజయ్య, చిన్నయ్య, అక్కపల్లి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు


మల్లాపూర్, అక్టోబర్ 18: సంజయ్ కల్వకుంట్ల జన్మదినం సందర్భంగా సంగెం–శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని ఓ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇక్కడ నాయకులు ఎల్క కమలాకర్, మోర్తాడ్ బాబన్న, పాతకాల అరుణ్‌కుమార్, బెజ్జారపు సాయికుమార్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి రూ.52 వేల సాయం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18: మండలానికి చెందిన చెట్‌పల్లి గోపి నిరుపేద కుటుంబానికి బీఆర్‌ఎస్ నాయకులు రూ.52వేల నగదును వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఇటీవల చెట్‌పల్లి గోపి అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద కుటుంబ కావడంతో డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు తమ వంతుగా రూ.52 వేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం బీఆర్‌ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రెబ్బాటి రాజేందర్ నాయకులు జేడీ సుమన్, నేమూరి నరేశ్, పిట్టల వంశీ, బొమ్మెన గణేశ్, మార బుచ్చన్న, నాంపెల్లి రమేశ్, పాశం విపుల్, రాజేశ్, ప్రవీణ్, దాస్, తదితరులు ఉన్నారు.



మెట్‌పల్లి రూరల్ : వెల్లుల్లలో పూజలు చేస్తున్న నాయకులు



కోరుట్ల: బాలింతకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మల్లాపూర్: రక్తదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఇంటింటా ప్రచారం

మల్లాపూర్, అక్టోబర్ 18: కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల జన్మదినం సందర్భంగా సంగెం–శ్రీరాంపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యేగా సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ పాలెపు దిలీప్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దేవర సురేశ్‌రావు, గ్రామ అధ్యక్షుడు చిన్నాగౌడ్, నాయకులు సంజీవ్‌రెడ్డి, సాయన్న, శ్రీనివాస్, మోహన్, ప్రమోద్‌రెడ్డి, సాయికుమార్, నరేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

## పోలీసుల తనిఖీల్లో దుస్తుల పట్టివేత

కొడిమ్యాల, అక్టోబర్ 18: కొడిమ్యాల మండలంలోని దొంగలమర్రి చెక్‌పోస్ట్ వద్ద బుధవారం రాత్రి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ వెంకట్రావ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2,85,000 విలువైన దుస్తులను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. తనికీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం

## చదును అడ్డగింత

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: ఆత్మనగర్ శివారులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో చేస్తున్న చదును పనులను రామలచ్చక్కపేట గ్రామ ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులు అడ్డుకున్నట్లు ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆత్మనగర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్స్‌కవేటర్ సహాయంతో స్థల చదును పనులు చేపట్టినట్లు తెలిపారు. సమీపంలోని రామలచ్చక్కపేట ప్రజాప్రతినిధులతో పాటు వీడీసీ సభ్యులు, మరింతకొంత మంది కేంద్రానికి వచ్చి అడ్డుకున్నారన్నారు. అలాగే కొనుగోలు కేంద్రం స్థలంతో పాటు అటువైపు ఉన్న వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, కంపోస్టు షెడ్, డంప్ యార్డుకు వెళ్లే దారిని సైతం రాళ్లు అడ్డుపెట్టి మూసివేసినట్లు చెప్పారు. బెదిరింపులకు పాల్పడుతూ చదును పనులతో పాటు రోడ్డును రాళ్లు పెట్టి మూసివేసిన రామలచ్చక్కపేట ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులపై మెట్‌పల్లి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు ఆత్మనగర్ సర్పంచ్ తెలిపారు.